

గోకుల్ థియేటర్ వద్ద కిషన్‌రెడ్డికి హారతి ఇస్తున్న మహిళ

పలు ప్రాంతాల్లో విజయ సంకల్ప యాత్ర

ఎర్రగడ్డ/అమీర్‌పేట, ఫిబ్రవరి 26 (ఆంధ్రజ్యోతి): విజయ సంకల్ప యాత్రలో భాగంగా సోమవారం ఎర్రగడ్డ గోకుల్ థియేటర్ ప్రాంతం నుంచి రోడ్ షో ప్రారంభమైంది. యాత్రలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. మహిళలు హారతి ఇచ్చి, గుమ్మడికాయతో దిష్టి తీశారు. యాత్ర ఎర్రగడ్డ గోకుల్ థియేటర్ నుంచి ప్రారంభమై జనప్రియ గ్రౌండ్స్, డాన్ బాస్కో స్కూల్, మోతీనగర్ చౌరస్తా, అంబేడ్కర్ విగ్రహం, వివేకానంద విగ్రహం, రాజీవ్ నగర్ చౌరస్తా నుంచి రహమత్‌నగర్ అక్కడి నుంచి అమీర్‌పేట సత్యం టాకీస్ చౌరస్తా వరకు సాగింది. మాజీ మంత్రి మర్రి శశిధర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, నగర అధ్యక్షుడు గౌతమ్‌రావు, మాజీ కార్పొరేటర్ కిలారి మనోహర్, నాయకులు పద్మ వీరపనేని, జూటూరి కీర్తి రెడ్డి, కుంబాల గంగరాజు, ప్రేమ్‌కుమార్, ఎం.వి గాయత్రీ దేవి, ప్రసన్న దర్శనం నాగేశ్వరరావు, ఈ. రాజేష్, నర్సింగ్‌రావు, శివ ఇందిర, అమీర్‌పేటలో బీజేపీ మహంకాళి సికింద్రాబాద్ జిల్లా అధ్యక్షుడు బూర్గుల శ్యామ్‌సుందర్, మేకల సారంగపాణి, శ్రీశైలంగౌడ్ పాల్గొన్నారు.

ప్రాజెక్టు వర్క్‌పై విద్యార్థులకు అవగాహన

ఖైరతాబాద్, ఫిబ్రవరి 26 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు ప్రాజెక్టు పనులు చేపట్టే ముందు పరిశోధనా సమస్యను గుర్తించి దానికి సంబంధించిన దత్తాంశాలను సేకరించాలని సీనియర్ ప్రొఫెసర్ చెన్నప్ప సూచించారు. సోమవారం ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ అండ్ కామర్స్ (ఐఐఎంసీ కళాశాలలో) అండర్ గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్యాడ్యుయేట్ విద్యార్థులకు ప్రాజెక్టు వర్క్ చేసే విధానంపై అవగాహన శిబిరం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయనతోపాటు పలువురు నిష్ణాతులు విద్యార్థులకు ప్రాజెక్టు వర్క్‌పై సూచనలు, సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో ఐసీఈ డైరెక్టర్ శ్రీనివాసమూర్తి, కళాశాల చైర్మన్ ప్రొఫెసర్ వంగపల్లి విశ్వనాథం, కళాశాల ప్రిన్సిపాల్ కూర రఘువీర్ తదితరులు పాల్గొన్నారు. 74 కళాశాలల నుంచి 851 మంది విద్యార్థులు హాజరయ్యారు.



విద్యార్థులకు సూచనలిస్తున్న ప్రొఫెసర్ చెన్నప్ప

అమీర్‌పేటలో ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలి

అమీర్‌పేట, ఫిబ్రవరి 26 (ఆంధ్రజ్యోతి): అమీర్‌పేటలో ట్రాఫిక్ సమస్య పరిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు ఎస్ఆర్‌నగర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ కొమురయ్యకు సోమవారం వినతిపత్రం అందజేశారు. ప్రధానంగా మంగళ, ఆదివారాల్లో ఎల్లమ్మ ఆలయం, ఎస్ఆర్‌నగర్ కమ్యూనిటీహాల్, హోటల్ గుమగుమలు, లక్ష్మీనర్సింహ, సత్యం టాకీస్ చౌరస్తా తదితర ప్రాంతాలలో ట్రాఫిక్ స్తంభిస్తుందన్నారు. అనంతరం ఇంజనీరింగ్ విభాగం డీఈ యేతేంద్ర మోహన్‌ను కలిసి బీజేజేఆర్‌నగర్, బీజేజే ఆర్‌నగర్-2 బస్తీల్లో ఉన్న కమ్యూనిటీ హాల్స్ పునరుద్ధరణ పనులను చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో దుర్గాప్రసాద్, మిరియాల నవీన్‌రాజ్, రజనీకాంత్, ప్రతాప్ నాయక్, శ్రీనివాస్, సత్యనారాయణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

మార్చి 3న పల్స్ పోలియో

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 26 (ఆంధ్రజ్యోతి): మార్చి 3న నిర్వహిస్తున్న పల్స్ పోలియోను విజయవంతం చేయాలని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులకు పిలుపునిచ్చారు. కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 0-5 ఏళ్లలోపు పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలన్నారు. మార్చి 4, 5, 6 తేదీల్లో ఇంటింటికి తిరిగి పోలియో చుక్కలు వేయాలన్నారు. ఆర్థిక అక్షరాస్యత వారోత్సవ పోస్టర్‌ను కలెక్టర్ సోమవారం ఆవిష్కరించారు

గంజాయితో పట్టుబడిన పాత నేరస్థులు

పంజాగుట్ట, ఫిబ్రవరి 26 (ఆంధ్రజ్యోతి): వాహన తనిఖీల్లో ఇద్దరు పాత నేరస్థులు గంజాయితో పట్టుబడ్డారు. వారి నుంచి పంజాగుట్ట పోలీసులు 13 గ్రాములు స్వాధీనం చేసుకున్నారు. చంచల్‌గూడ ప్రాంతానికి చెందిన ఎండీ అబ్దుల్(21), సయ్యద్ ముదస్సిర్(24) పాత నేరస్థులు. ఆదివారం రాత్రి ద్విచక్ర వాహనంపై పంజాగుట్ట చౌరస్తా మీదుగా వెళ్తున్నారు. చౌరస్తాలో వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులు వారిని ఆపారు. వాహన పత్రాలు చూపించమనగా పొంతనలేని సమాధానం చెప్పారు. ఇద్దరినీ అదుపులోకి తీసుకొని వాహనం తనిఖీ చేయగా డిక్కీలో 13 గ్రాముల గంజాయి లభించింది. వారిని పీఎస్‌కు తీసుకెళ్లి విచారించగా ఇద్దరిపై కేసులున్నట్లు తేలింది. ద్విచక్రవాహనం, సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని ఇద్దరినీ సోమవారం రిమాండ్‌కు తరలించారు.

పంజాగుట్ట పీఎస్ నుంచి పారిపోయిన దొంగ అరెస్ట్

పంజాగుట్ట, ఫిబ్రవరి 26 (ఆంధ్రజ్యోతి): పంజాగుట్ట పోలీస్‌స్టేషన్ నుంచి పారిపోయిన దొంగను పోలీసులు సోమవారం అరెస్ట్ చేశారు. ఎర్రమంజిల్ చౌరస్తా నుంచి తాజ్ డెక్కన్‌కు వెళ్లే ప్రధాన రహదారిలో నిర్మాణంలో ఉన్న ఓ భవనంలో ఈనెల 21వ తేదీ అర్ధరాత్రి చోరీకి ప్రయతించిన ఓ దొంగను స్థానికులు పట్టుకుని పంజాగుట్ట పోలీసులకు అప్పగించారు. అతడిని విచారించగా వరంగల్ జిల్లా ధర్మసాగర్‌కు చెందిన కె.శివ(22)గా తేలింది. అర్ధరాత్రి కావడంతో పోలీస్‌స్టేషన్‌లోనే ఓ మూలన కూర్చోబెట్టారు. 22వ తేదీ తెల్లవారుజామున పోలీసుల కళ్లు గప్పి పారిపోయాడు. ఈ ఘటనపై ఉన్నతాధికారులు ఆగ్రహం వ్యక్తం చేయడంతో అతడిని పట్టుకోవడానికి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. ఎట్టకేలకు సోమవారం నిలోఫర్ ఆస్పత్రి వద్ద పట్టుబడగా రిమాండ్‌కు తరలించారు.

నగరానికి చేరిన రుత్విక్ రాజన్ మృతదేహం

తిరుమలగిరి ఫిబ్రవరి 26 (ఆంధ్రజ్యోతి): ఎంఎస్ పూర్తి చేసేందుకు అమెరికా వెళ్లి బ్రెయిన్ స్ట్రోక్‌తో వారం రోజుల క్రితం మృతి చెందిన ఓ యువకుడి మృతదేహం సోమవారం నగరానికి చేరుకుంది. సికింద్రాబాద్ తిరుమలగిరికి చెందిన తులసీరాజన్-మాధవి దంపతుల కుమారుడు రుత్విక్ రాజన్(30) రెండేళ్ల క్రితం అమెరికాలో ఎంఎస్ చేసేందుకు వెళ్లాడు. టెక్సాస్ యూనివర్సిటీలో ఎంఎస్ పూర్తి చేసి ఉద్యోగ వేటలో ఉంటూ స్నేహితులతో కలిసి డెన్వర్‌లో ఉంటున్నాడు. గత సోమవారం స్నేహితులతో కలిసి ఓ హోటల్‌లో భోజనం చేస్తుండగా అకస్మాత్తుగా కుప్పకూలడంతో ఆస్పత్రికి తరలించారు. బ్రెయిన్‌లో బ్లడ్ క్లాట్ అవడంతో వైద్యులు శస్త్ర చికిత్స చేసి 12గంటలపాటు అబ్జర్వేషన్‌లో ఉంచారు. 8 గంటలు గడిచేలోపే రుత్విక్ రాజన్ మృతిచెందినట్లు వైద్యులు వెల్లడించారు. మృతదేహం సోమవారం తిరుమలగిరిలోని ఇంటికి చేరడంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరయ్యారు. ఎల్‌బీనగర్ డీసీపీ మురళి, పలువురు స్థానికులు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. తిరుమలగిరిలోని స్వర్గ వాటికలో అంత్యక్రియలు జరిగాయి.

రియల్ ఎస్టేట్‌లో పెట్టుబడులు పెట్టించి

కోట్ల రూపాయలు స్వాహా

- సీసీఎస్ పోలీసుల అదుపులో నిందితుడు

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 26 (ఆంధ్రజ్యోతి): రియల్ ఎస్టేట్ వ్యాపారంలో పెట్టుబడులు పెడితే.. అతి తక్కువ సమయంలో కోట్ల రూపాయలు సంపాదించొచ్చంటూ యూ ట్యూబ్‌లో వీడియోలో చేస్తూ వందలాదిమందిని మోసం చేసిన వ్యక్తిని సీసీఎస్ పోలీసులు అరెస్ట్ చేశారు. శివకుమార్ అనే వ్యక్తి ఓ యూ ట్యూబ్ చానల్ నిర్వహిస్తూ.. రియల్ ఎస్టేట్‌లో పెట్టుబడులు, లాభాల గురించి వీడియోలు చేసి పోస్టుచేస్తూ వందల సంఖ్యలో ఫాలోవర్స్‌ను సంపాదించుకున్నాడు. ఎక్కడ పెట్టుబడులు పెడితే అధిక లాభాలు వస్తాయనే విషయాలు చెబుతూ ఆకట్టుకునేవాడు. ఆ వీడియోలు చూసిన చాలామంది అతడి మాటలకు ప్రభావితులై నేరుగా సంప్రదించి రూ. కోట్లలో పెట్టుబడి పెట్టారు. పెట్టుబడులు పెట్టడానికి వచ్చిన వారి నుంచి కోట్లాది రూపాయలు తీసుకొని తిరిగి ఇవ్వకుండా ఉడాయించాడు. విషయం తెలుసుకున్న బాధితులు సీసీఎస్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. నిందితుడిని మూడురోజుల క్రితం అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

ఆధ్యాత్మిక రంగంలో

'గరికపాటి' సేవలు ప్రశంసనీయం

- త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి

బంజారాహిల్స్, ఫిబ్రవరి 26 (ఆంధ్రజ్యోతి): ప్రవచనకర్త డాక్టర్ గరికపాటి నరసింహారావు ఆధ్యాత్మిక రంగంలో చేస్తున్న సేవలు ప్రశంసనీయమని త్రిపుర గవర్నర్ ఎన్. ఇంద్రసేనారెడ్డి అన్నారు. శ్రీనగర్ కాలనీలోని సత్యసాయి నిగమాగమంలో ప్రముఖ సాంస్కృతిక సంస్థ ఆకృతి, ప్రపంచ ఆర్య వైశ్య మహాసభ ఆధ్వర్యంలో డా. గరికిపాటి నరసింహారావు "స్వపరివర్తనతో.. విస్వపరివర్తన అనే అంశంపై ప్రవచనం చేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఇంద్రసేనారెడ్డి చేతుల మీదుగా గరికపాటికి ప్రవచన పరమహంస బిరుదు ప్రదానం చేశారు. ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ.. ఉపాధ్యాయ వృత్తిలో ప్రస్థానాన్ని ప్రారంభించిన గరికిపాటి క్రమంగా గొప్ప సాహితీవేత్తగా, అవధానిగా, ప్రవచన కర్తగా అభివృద్ధి చెంది అనేక విధాలుగా సేవలందిస్తున్నారన్నారు. యువతను సైతం ఆకట్టుకునేలా ఆయన ప్రవచనలు ఉంటాయన్నారు. విశిష్ట అతిథి బీసీ కమిషన్ మాజీ చైర్మన్, డా. వకుళాభరణం కృష్ణమోహన్‌రావు మాట్లాడుతూ.. నిక్కచ్చిగా, నిర్భయంగా అభిప్రాయాలు వ్యక్తం చేయడం గరికపాటికే సాధ్యమన్నారు. ఆయన రాసిన 'సాగర్ ఘోష కావ్యం' చదివి తాను ఎంతో ప్రభావితం అయినట్టు చెప్పారు. కార్యక్రమానికి ఆకృతి సుధాకర్ సమన్వయకర్తగా వ్యవహరించగా, బండారు సుబ్బారావు, ప్రపంచ ఆర్య వైశ్య మహాసభ అధ్యక్షుడు గౌరీ శెట్టి మునీంధర్, కార్యదర్శి ఎం. శ్రీనివాస్, కోశాధి కారి కొత్త వేంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



గరికపాటి నరసింహారావుకు బిరుదు ప్రదానం చేస్తున్న త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి

బహుజనులు రాజకీయ పార్టీలో సభ్యత్వం తీసుకోవాలి

పంజాగుట్ట, ఫిబ్రవరి 26 (ఆంధ్రజ్యోతి): దేశంలో ప్రజాస్వామ్యం, రాష్ట్రాల్లో పరిపాలన బాగుండాలన్నా బహుజనుల రాజ్యాధికారం రావాలని బహుజన సమాజ్ పార్టీ(బీఎస్పీ)ఏపీ రాష్ట్ర సమన్వయకర్త, ఏసీబీ మాజీ డీజీ జె. పూర్ణచందర్ రావు అన్నారు. బీసీ సమాజ్, మహాత్మా పూలే ఫౌండేషన్ ట్రస్ట్‌ల ఆధ్వర్యంలో సోమవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో కుమ్మర(శాలివాహన)రాజకీయ నాయకులు ఆత్మీయ సమ్మేళనం ఆయా సంఘాల అధ్యక్షులు డాక్టర్ వి. రవిశంకర్, సంగెం సూరారావు అధ్యక్షతన జరిగింది.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బహుజనులకు రాజ్యాధికారం తెచ్చే, ఇచ్చే పార్టీ బీఎస్పీ అని, అందుకే తాను ఆ పార్టీలో చేరానన్నారు. రాష్ట్రవ్యాప్తంగా బహుజనులకు తీవ్ర అన్యాయం జరుగుతోందని, బహుజనుల శ్రేయస్సును గుర్తించే పార్టీలు లేవని, కేవలం ఓటు బ్యాంకు కోసమే వాడుకుంటున్నారన్నారు. బహుజనులు ఏదో ఒక పార్టీలో చేరి సభ్యత్వం తీసుకోవాలని ఆయన సూచించారు.

ప్రస్తుతం రాజకీయాలు జూద క్రీడలా తయారయ్యాయని అన్నారు. సమాజం మొత్తం కులం మీదనే ఆధారపడి ఉందన్నారు. పార్టీలు కూడా కుల పరంగా ఉన్నాయన్నారు. పదవులు ముఖ్యం కాదనీ, రాజకీయాల్లో మన భాగస్వామ్యం ఉండాలన్నారు. అనంతరం బీసీ సమాజ్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. సమావేశంలో బీసీ కళామండలి జాతీయ అధ్యక్షుడు రామలింగం, శ్రీశైలంలోని శాలివాహన నిత్యాన్నదాన సత్రం అధ్యక్షుడు బండారి భిక్షపతి, ఎం. జగన్నాథం, ఆర్. వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఏసీబీ మాజీ డీజీ పూర్ణచందర్‌రావు

ఎస్సీ, ఎస్టీలకు న్యాయం చేయాలి

పంజాగుట్ట, ఫిబ్రవరి 26 (ఆంధ్రజ్యోతి): తెలుగు రాష్ట్రాలలో ఎస్సీ, ఎస్టీలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, దళిత, గిరిజనులను ఎదగనీయకుండా కుట్ర చేస్తున్నారని ఆల్ ఇండియా ఎస్సీ, ఎస్టీ ఐక్య వేదిక జాతీయ అధ్యక్షుడు గుడిసె దేవానంద్ ఆరోపించారు. వర్గీకరణ పేరుతో మాల, మాదిగ సామాజిక వర్గాలను విభజిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వేదిక రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.నాను అధ్యక్షతన సోమవారం ప్రెస్‌క్లబ్‌లో రాష్ట్ర స్థాయి సమావేశం జరిగింది.

ఈ సందర్భంగా దేవానంద్ మాట్లాడుతూ.. ప్రతి నియోజకవర్గంలో కేజీ టు పీజీ విద్యాలయాలను ఏర్పాటు చేయాలని, ప్రైవేట్ ఆస్పత్రుల్లో అన్ని రకాల వ్యాధులను ఆరోగ్యశ్రీ కిందికి వచ్చేలా అనుమతించాలని, అర్హులైన ప్రతి కుటుంబానికి ఇల్లు నిర్మించి ఇవ్వాలని, అంబేడ్కర్ విదేశీ విద్యానిధి పథకంలో గ్రాంట్ మొత్తాన్ని పెంచాలని, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ఒక స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రం ఏర్పాటు చేయాలన్నారు. కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులను పర్మినెంట్ చేయాలని, దళిత, గిరిజనుల సమస్యలను పరిష్కరించాలని, ఎస్సీ, ఎస్టీలకు న్యాయం చేయాలని కోరారు. అనంతరం వేదిక క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు.

సమావేశంలో వేదిక జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు భరత్ వాగ్మారే, ప్రధాన కార్యదర్శి విజయ్‌కుమార్, ఉపాధ్యక్షుడు జగదీష్ కుమార్, గోపాల్, చంద్రశేఖర్, సురేందర్, కృష్ణవేణి, దుర్గాప్రసాద్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



ఆల్ ఇండియా ఎస్సీ, ఎస్టీ ఐక్య వేదిక క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న వేదిక జాతీయ అధ్యక్షుడు దేవానంద్ తదితరులు

24వేల పోస్టులకు డీఎస్సీ ప్రకటించాలి

- ఎంపీ ఆర్. కృష్ణయ్య

ఖైరతాబాద్, ఫిబ్రవరి 26 (ఆంధ్రజ్యోతి): డీఎస్సీ నోటిఫికేషన్ కేవలం 6వేల టీచర్ పోస్టుల కోసం విడుదల చేయడం సరికాదని, ఖాళీగా ఉన్న 24 వేల పోస్టులకు ప్రకటన విడుదల చేయాలని రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య డిమాండ్ చేశారు. సోమవారం వందలాది మంది నిరుద్యోగ అభ్యర్థులు నిరుద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో సైఫాబాద్‌లోని విద్యాశాఖ కమిషనర్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. వీరికి ఆర్. కృష్ణయ్య, నిరుద్యోగ జేఏసీ చైర్మన్ నీల వెంకటేష్ తదితరులు మద్దతు పలికారు.

ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ.. పీఆర్‌సీ కమిటీ, ఉపాధ్యాయ సంఘాలు 24 వేలకు పైగా ఖాళీలున్నాయని తెలుపుతుంటే.. ప్రభుత్వం కేవలం 10 నుంచి 11 వేల పోస్టులు భర్తీ చేస్తామనడం సరికాదన్నారు. పాఠశాలల్లో టీచర్లు లేకుండా విద్యా ప్రమాణాలు ఎలా పెరుగుతాయని ప్రశ్నించారు. ప్రభుత్వం అధికారులపై ఆధారపడకుండా నిరుద్యోగ సంఘాలు, ఉపాధ్యాయ సంఘాలతో చర్చించి ఖాళీల విషయం తెలుసుకోవాలన్నారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాల్లో దాదాపు 6వేల స్కూళ్లను మూసివేసిందని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ విషయమై ఆలోచించి పిల్లలు మేధావులుగా మారేందుకు బాటలు వేయాలని కోరారు.

నీల వెంకటేష్ మాట్లాడుతూ.. మొదట టెట్ పరీక్ష నిర్వహించి డీఎస్సీ విడుదల చేయాలని కోరారు. ప్రతినిధులు సీహెచ్ ప్రీతం, అనంతయ్య, రాజ్‌కుమార్, రాజేందర్, దేవీగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న నిరుద్యోగులతో ఆర్. కృష్ణయ్య

నకిలీ ఐడీలు సృష్టించి మోసం

- యువతి పేరిట చాటింగ్ చేసి నగర యువకుడికి రూ. లక్ష టోకరా
- నిందితుడి అరెస్ట్

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 26 (ఆంధ్రజ్యోతి): సోషల్ మీడియాలో ప్రముఖుల పేరిట నకిలీ ఐడీలు సృష్టించి మాయమాటలతో డబ్బులు కాజేస్తున్న నిందితుడిని సైబరాబాద్ సైబర్‌క్రైం పోలీసులు అరెస్టు చేశారు. విశాఖపట్నానికి చెందిన తమ్మారెడ్డి శశాంక్‌రెడ్డి(24) జూనియర్ ఆర్టిస్టుగా పనిచేస్తూ రంగారెడ్డి జిల్లాలో నివసిస్తున్నాడు. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్‌లలో నకిలీ ప్రొఫైల్స్, ఐడీలు సృష్టించి ప్రముఖుల ఫొటోలు, వారి వివరాలు సేకరించి నకిలీ ప్రొఫైల్స్ సృష్టించి అమాయకులను బురిడీ కొట్టిస్తుంటాడు. యువతులు తారసపడితే వారితో చాటింగ్ చేసినట్లు నటిస్తూ.. మాయమాటలు చెబుతూ.. అర్జెంట్‌గా డబ్బులు అవసరమని మభ్యపెట్టి తెప్పించుకుంటాడు. పురుషులు తారసపడితే యువతుల ప్రొఫైల్‌తో బురిడీ కొట్టిస్తుంటాడు. ఇదే తరహాలో నగరానికి చెందిన యువకుడు మోసపోయి సైబర్‌క్రైం పోలీసులను ఆశ్రయించాడు. మేఘనా రఘుపాత్రుని పేరిట ఐడీ సృష్టించి.. సోషల్ మీడియాలో భారీ ఫ్యాన్ ఫాలోయింగ్ తనకే ఉందని యువకుడితో సంభాషణ ప్రారంభించాడు. పెళ్లి చేసుకుంటానని నమ్మించాడు.

గత ఏడాది డిసెంబర్ 26న తల్లి చనిపోయిందని, అర్జెంట్‌గా రూ. 3 వేలు అవసరమని అడిగాడు. ఆ తర్వాత ఆస్పత్రులు, ఇంటి అద్దె, ఇతర ఖర్చుల పేరిట తరచూ డబ్బులు అడగసాగాడు. యువకుడు అతడు అడిగినప్పుడల్లా డబ్బులు పంపించాడు. మొత్తం రూ. 1.05లక్షలు ఇచ్చాడు.

తర్వాత యువకుడు ఫోన్ చేస్తే మాట్లాడ లేదు. కలవకుండా తప్పించుకోవడంతో బాధితుడికి అనుమానం వచ్చింది. డబ్బు తిరిగి ఇవ్వమని అడిగాడు. ఇవ్వకపోవడంతో పోలీసులను ఆశ్రయించాడు. నిందితుడిని అరెస్ట్ చేసి విచారించగా.. ఎంతోమందిని మోసం చేసినట్లు అంగీకరించాడు. పలువురిని మోసం చేసిన నిందితుడిపై చైతన్యపురిలో పోక్సో, సైబరాబాద్‌లో సైబర్ క్రైం కేసులు నమోదయ్యాయి. అతడి వద్ద నుంచి పోలీసులు సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకున్నారు.

నర్సింగ్ విద్యార్థులకు నిబంధనలు సరళతరం

- పశ్చిమ ఆస్ట్రేలియా ఆరోగ్యశాఖ మంత్రి అంబర్ జడే సాండర్సన్

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 26 (ఆంధ్రజ్యోతి): ఆస్ట్రేలియాలో హెల్త్‌కేర్ ప్రొఫెషనల్‌గా నమోదు చేసుకోవడం, ఉపాధి పొందడం అంత సులభం కాదని, అయితే.. భారత్, తెలంగాణ ప్రభుత్వ చొరవతో కఠినతరంగా ఉన్న నిబంధనలను సరళతరం చేయనున్నట్లు పశ్చిమ ఆస్ట్రేలియా ఆరోగ్యశాఖ మంత్రి అంబర్ జడే సాండర్సన్ తెలిపారు. భారత పర్యటనలో భాగంగా సోమవారం నిమ్స్‌లో జరిగిన ఆరోగ్య శిక్షణ శిబిరంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. భారత్ నర్సింగ్ విద్యార్థులు ఉన్నత విద్య, స్పెషలైజేషన్ కోసం ఆస్ట్రేలియాలో ప్రత్యేక నర్సింగ్ విశ్వవిద్యాలయాల్లో చేరవచ్చని తెలిపారు. భారత్‌తో పరస్పర అవగాహన, విజ్ఞానం, అనుభావాలు ఒకరికొకరం పంచుకోవడంలో పశ్చిమ ఆస్ట్రేలియా సిద్ధమని తెలిపారు. ఆస్ట్రేలియాలో వైద్యులు, నర్సింగ్, వైద్య అనుబంధ సాంకేతిక నిపుణులకు విస్తారమైన అవకాశాలు ఉన్నాయన్నారు. నిమ్స్ సంచాలకులు డాక్టర్ నగరి బీరప్ప సంస్థలో ఉన్న వివిధ విభాగాలు, అందజేస్తున్న కోర్సులు, సాధించిన విజయాలు, సాంకేతిక వ్యవస్థ, వైద్య ఆచార్యులు, నర్సింగ్, పారామెడికల్ సిబ్బంది, భవిష్యత్ ప్రణాళికల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. డీన్ డాక్టర్ లిజా రాజశేఖర్ స్వాగతోపన్యాసం చేశారు. కార్యక్రమంలో ఆస్ట్రేలియా ప్రభుత్వ ప్రతినిధులు స్టేసీ హేర్స్, జోడీ సౌత్, పార్లమెంట్ సెక్రెటరీ డాక్టర్ జగదీష్ కృష్ణన్, మేనేజింగ్ డైరెక్టర్ రామచంద్రన్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పశ్చిమ ఆస్ట్రేలియా మంత్రి అంబర్ జడే సాండర్సన్

డయాలసిస్ సేవల పరిశీలన

ఈ సందర్భంగా ఆస్ట్రేలియా ఆరోగ్యశాఖ మంత్రి గౌరవ అంబర్ జడే సాండర్సన్ నిమ్స్ డయాలసిస్ విభాగాన్ని సందర్శించి రోగులకు అందుతున్న సేవలను పరిశీలించారు. రాష్ట్రంలో వందకు పైగా డయాలసిస్ కేంద్రాలను ప్రభుత్వ మెడికల్ కళాశాలలకు అనుబంధంగా చేసి నిమ్స్ ప్రధాన కేంద్రంగా రోగులకు సేవలు అందిస్తున్న తీరును డాక్టర్ గంగాధర్ వివరించారు.

సత్యసాయి నిగమాగమంలో

జాతీయ చేనేత, పట్టు ఉత్పత్తుల ప్రదర్శన

బంజారాహిల్స్, ఫిబ్రవరి 26 (ఆంధ్రజ్యోతి): క్రాఫ్ట్స్ అండ్ వీవర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ - గుజరాత్ నేతృత్వంలో శ్రీనగర్ కాలనీలోని సత్యసాయి నిగమాగమంలో ఏర్పాటు చేసిన జాతీయ చేనేత, పట్టు ఉత్పత్తుల వస్త్ర ప్రదర్శనను వర్ధమాన నటి రూపాచౌదరి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. భారతీయ సంస్కృతిలో సిల్క్ హ్యాండ్లూమ్ వస్త్ర ఉత్పత్తులకు ఎంతో ప్రత్యేకత ఉందన్నారు. దేశంలోని పలు నగరాల చేనేతకారులు ఒకే వేదికలో హ్యాండ్లూమ్ వస్త్ర ఉత్పత్తులను అందుబాటులో ఉంచడం అభినందనీయమన్నారు. నిర్వాహకుడు జయేష్ మాట్లాడుతూ.. మార్చి 3వ తేదీ వరకు కొనసాగనున్న ప్రదర్శనలో దేశంలోని 14 నగరాల నుంచి చేనేతకారులు, చేతిపని బృందాలు సిల్క్, హ్యాండ్లూమ్ చీరలు, డ్రెస్ మెటీరియల్ వంటి 50 వేల రకాల వస్త్ర ఉత్పత్తులను అందుబాటులో ఉంచినట్లు చెప్పారు.



ఉత్పత్తులతో వర్ధమాన నటి రూపాచౌదరి

మహిళల భాగస్వామ్యం లేకుండా

పరిశ్రమ విజయం సాధించలేదు

- సైయంట్ ఫౌండర్ డాక్టర్ బీవీఆర్ మోహన్ రెడ్డి

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 26 (ఆంధ్రజ్యోతి): పురుషులతోపాటు మహిళలు కూడా సమాన ప్రాతినిధ్యం లేకుండా ఏ ఒక్క కంపెనీ, సమాజం విజయం సాధించలేదని సైయంట్ ఫౌండర్ డాక్టర్ బీవీఆర్ మోహన్‌రెడ్డి అన్నారు. ఫిక్కీ లేడీస్ ఆర్గనైజేషన్ (ఫ్లో) సోమవారం సోమాజిగూడలో పార్క్ హోటల్‌లో నిర్వహించిన సదస్సులో ఆయన పాల్గొన్నారు. సంస్థ నిర్మాణం, అది విజయవంతమైన తీరు గురించి ఫ్లో సభ్యులను ఉద్దేశించి మాట్లాడారు. అభ్యాసమే మనల్ని ముందుకు తీసుకువెళ్తుందన్న ఆయన, ఇతర కంపెనీలలో తాను పనిచేసినప్పుడు పొందిన అనుభవం తన వ్యవస్థాపక ప్రయాణంలో ఎంతగానో తోడ్పడిందన్నారు. చివరి శ్వాస వరకూ నేర్చుకుంటూనే ఉండాలని ఔత్సాహిక వ్యాపారవేత్తలకు ఆయన ఉద్బోధించారు. కార్యక్రమంలో టీ-హబ్ సీఈఓ శ్రీనివాస్‌రావు మహంకాళి, ఫ్లో వైస్ చైర్‌పర్సన్ ప్రతిభ, సభ్యులు పాల్గొన్నారు.



పతకాలు సాధించిన పోలీసులను అభినందిస్తున్న కమిషనర్ అవినాష్ మహంతి

ఆలిండియా పోలీస్ మీట్‌లో..

సైబరాబాద్‌కు మూడు పతకాలు

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 26 (ఆంధ్రజ్యోతి): ఉత్తరప్రదేశ్‌లోని లక్నోలో జరిగిన 67వ ఆలిండియా పోలీస్ డ్యూటీ మీట్‌లో సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ సిబ్బందికి మూడు పతకాలు లభించాయి. పోలీస్ ఫొటోగ్రఫీలో సిటీ ఆర్మ్‌డ్ రిజర్వ్ హెడ్‌క్వార్టర్స్‌కు చెందిన ఎం.దేవేంద్ర ప్రసాద్‌కు గోల్డ్ మెడల్ లభించింది. గ్రౌండ్ సెర్చ్‌లో భాగంగా బాంబు డిస్పోజబుల్ టీమ్‌కు చెందిన జి.రామకృష్ణారెడ్డి గోల్డ్ మెడల్ సాధించారు. మాదాపూర్ పోలీస్ స్టేషన్‌కు చెందిన ఎస్ఐ ఎన్ వి.రమణ ఫొటోగ్రఫీ విభాగంలో సిల్వర్ మెడల్ సాధించారు. విజేతలను సోమవారం సైబరాబాద్ సీపీ అవినాశ్ మహంతి అభినందించారు.

ఆస్తి పన్ను బకాయిల వడ్డీపై రాయితీ ఇవ్వండి

- సర్కారుకు జీహెచ్ఎంసీ లేఖ

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 26 (ఆంధ్రజ్యోతి): ఆస్తి పన్ను బకాయిల వడ్డీపై రాయితీ ఇవ్వాలని కోరుతూ జీహెచ్ఎంసీ ప్రభుత్వానికి లేఖ రాసింది. ఆర్థిక ఇబ్బందుల నేపథ్యంలో భారీగా పేరుకుపోయిన బకాయిల వసూలు ద్వారా ఆదాయం పొందవచ్చని అధికార వర్గాలు పేర్కొంటున్నాయి. గ్రేటర్‌లో 18.93 లక్షల ఆస్తిపన్ను చెల్లింపుదారులున్నారు. వీరిలో 30శాతం మంది ప్రతి యేటా పన్ను చెల్లించడం లేదు. గ్రేటర్‌లో ప్రస్తుతం రూ.8 వేల కోట్ల వరకు ఆస్తి పన్ను బకాయిలు ఉన్నాయి. ఇందులో రూ.5 వేల కోట్లు అసలు పన్ను కాగా.. రూ.3 వేల కోట్లు వడ్డీ. వడ్డీపై రాయితీ ప్రకటించిన నేపథ్యంలో అసలులో కొంతయినా వసూలవుతుందని బల్దియా రెవెన్యూ వర్గాలు చెబుతున్నాయి. గత ప్రభుత్వ హయాంలో వడ్డీపై 90 శాతం రాయితీ కల్పిస్తూ రెండు దఫాలుగా వన్ టైం స్కీమ్(ఓటీఎస్) ప్రకటించారు. దీంతో రూ.575 కోట్ల పన్ను వసూలైంది. ప్రస్తుతం అప్పులకు వాయిదాలు, ఉద్యోగులకు వేతనాలు చెల్లించలేని దీనస్థితి ఉన్న నేపథ్యంలో మరోసారి వడ్డీపై రాయితీ ఇవ్వడం ద్వారా ఆదాయం మెరుగుపర్చుకోవాలని జీహెచ్ఎంసీ భావిస్తోంది. నెల రోజుల్లో ఆర్థిక సంవత్సరం ముగియనున్న నేపథ్యంలో వీలైనంత త్వరగా సర్కారు నిర్ణయం తీసుకుంటే బాగుంటుందని ఓ అధికారి తెలిపారు. ఇదిలా ఉంటే రూ.5 వేల కోట్ల పన్ను బకాయిల్లో రూ.3 వేల కోట్లకుపైగా ప్రభుత్వ ఆస్తుల నుంచి రావాల్సి ఉంది.



యాక్షన్ ఎయిడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సోమవారం తుకారాంగేట్ వడ్డెరబస్తీ, మరాఠబస్తీలో నూతనంగా ప్రత్యేక కమిటీ సభ్యులను నియమించారు. రెండు బస్తీలను కలిపి 42మంది సభ్యురాళ్లను కొత్త కమిటీని నియమించారు. కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్ శోభారాణి, ప్రవీణ్, సుమతిలు పాల్గొన్నారు.

- అడ్డగుట్ట,ఆంధ్రజ్యోతి

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా వుండాలి

చిలకగూడ, ఫిబ్రవరి 26 (ఆంధ్రజ్యోతి): సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న వేళ తగు జాగ్రత్తలు పాటించాలని చింతబావి బస్తీ దవాఖానా ఇన్‌చార్జి డాక్టర్ రుచికారెడ్డి సోమవారం తెలిపారు. నెల రోజుల నుంచి నిత్యం 60 నుంచి 80వరకు కేసులు నమోదవుతున్నాయని, వాతావరణ మార్పు వల్ల వృద్ధులు, మహిళలు, చిన్నపిల్లలు దగ్గు, జలుబు, జ్వరంతో బాధపడుతనున్నారని, తగుజాగ్రత్తలు తీసుకోవాలని, ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా వుంచుకోవాలని, చెత్తకుండీలలో నీరు నిలువకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

తక్కువ ఖర్చుతో సంగీత, వాద్య, నృత్యాలలో శిక్షణ



ప్రిన్సిపల్ వరలక్ష్మి

చిలకగూడ, ఫిబ్రవరి 26 (ఆంధ్రజ్యోతి) : కర్ణాటక, హిందుస్థాని గాత్రం, కూచిపూడి, పేరిణి నృత్యాలు, వీణ, వయోలిన్, మృదంగం, తబలా శిక్షణ అతి తక్కువ ఖర్చుతో నిష్ణాతులైన అధ్యాపకులచే ఇప్పించనున్నట్లు శ్రీ భక్త రామదాసు ప్రభుత్వ సంగీత నృత్య కళాశాల, ప్రిన్సిపల్ కె.వరలక్ష్మి తెలిపారు. మారేడుపల్లి కళాశాలలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతు కళాశాల 67వ వార్షికోత్సవం గురు, శుక్రవారాల్లో ఘనంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు గావించినట్లు మొదటి రోజు ముఖ్య అతిథిగా రాష్ట్ర సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ, ఆత్మీయ అతిథులుగా కేంద్ర సంగీత నాటక అకాడమీ పురస్కారగ్రహీత, విశ్రాంత మృదంగ అధ్యాపకులు లక్ష్మణ్‌రావు, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు శ్రీరామచంద్రమూర్తి, కస్తూరిబాగాంధీ మహిళా కళాశాల, డైరెక్టర్ ప్రొఫెసర్ గొల్లపూడి నీల విచ్చేయనున్నట్లు గురవారం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పరీక్షల నియంత్రణాధికారి కె.హనుమంతరావు, ఆత్మీయ అతిథులుగా విశ్రాంత కార్ణాటక గాత్ర అధ్యాపకులు హరిప్రియ, విశ్రాంత కర్ణాటక వయోలిన్ అధ్యాపకులు సుబ్బలక్ష్మి, విశ్రాంత కూచిపూడి నాట్య అధ్యాపకులు ప్రసన్న రాణి విచ్చేయనున్నట్లు, ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులకి బహుమతి ప్రదానం. కళాశాల విద్యార్థులచే శాస్త్రీయ సంగీత గాత్ర, వాద్య, నృత్య ప్రదర్శనలు నిర్వహిస్తున్నామని సంగీత, నృత్యప్రియులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరారు.

మార్చి 3న పల్స్ పోలియో

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 26 (ఆంధ్రజ్యోతి): మార్చి 3న నిర్వహిస్తున్న పల్స్ పోలియోను విజయవంతం చేయాలని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులకు పిలుపునిచ్చారు. ఈ మేరకు కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 0-5 ఏళ్ల లోపు పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలన్నారు. బూత్ ఆక్టివిటీ మార్చి 4, 5, 6 తేదీల్లో ఇంటింటికీ తిరిగి పోలియో చుక్కలు వేయాలన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి డీఎంహెచ్‌ఓ శ్రీకళ, అదనపు వైద్య ఆరోగ్యశాఖాధికారి జయమాలిని, డీఈఓ రోహిణి, సీనియర్ సర్వేలైన్స్ మెడికల్ ఆఫీసర్ మురారీ పాల్గొన్నారు.

ఆర్థిక అక్షరాస్యత వారోత్సవ పోస్టర్

ఆర్థిక అక్షరాస్యత వారోత్సవ పోస్టర్‌ను కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆవిష్కరించారు. కలెక్టరేట్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో ఎల్‌డీఎం జీఎం సుబ్రహ్మణ్యం, ఏఎల్‌డీఎం ప్రదీప్ సింగ్, వివిధ బ్యాంకుల సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పశ్చిమ ఆస్ట్రేలియా మంత్రి అంబర్ జడే సాండర్సన్

నర్సింగ్ విద్యార్థులకు నిబంధనలు సరళతరం

● పశ్చిమ ఆస్ట్రేలియా ఆరోగ్యశాఖ మంత్రి అంబర్ జడే సాండర్సన్

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 26 (ఆంధ్రజ్యోతి): ఆస్ట్రేలియాలో హెల్త్‌కేర్ ప్రొఫెషనల్‌గా నమోదు చేసుకోవడం, ఉపాధి పొందడం అంత సులభం కాదని, అయితే భారత్, తెలంగాణ ప్రభుత్వ చొరవతో కఠినతరంగా ఉన్న నిబంధనలను ఆస్ట్రేలియా సరళతరం చేయనున్నట్లు పశ్చిమ ఆస్ట్రేలియా ఆరోగ్యశాఖ మంత్రి అంబర్ జడే సాండర్సన్ తెలిపారు. తన భారత పర్యటనలో భాగంగా సోమవారం నిమ్స్‌లో జరిగిన ఆరోగ్య శిక్షణ శిబిరంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. భారత్ నర్సింగ్ విద్యార్థులు తమ ఉన్నత విద్య, స్పెషలైజేషన్ కోసం ఆస్ట్రేలియాలో ప్రత్యేక నర్సింగ్ విశ్వ విద్యాలయాల్లో చేరవచ్చని తెలిపారు. భారత్‌తో పరస్పర అవగాహన, విజ్ఞానం, అనుభావాలు ఒకరికొకరం పంచుకోవడంలో పశ్చిమ ఆస్ట్రేలియా సిద్ధమని తెలిపారు. ఆస్ట్రేలియాలో వైద్యులు, నర్సింగ్, వైద్య అనుబంధ సాంకేతిక నిపుణులకు విస్తారమైన అవకాశాలు ఉన్నాయన్నారు. ఈ సింపోజియంలో మొదట నిమ్స్ సంచాలకులు డాక్టర్ నగరి బీరప్ప సంస్థలో ఉన్న వివిధ విభాగాలు, అందజేస్తున్న వివిధ కోర్సులు, సాధించిన విజయాలు, సాంకేతిక వ్యవస్థ, వైద్య ఆచార్యులు, ఇతర నర్సింగ్, పారామెడికల్ సిబ్బంది, భవిష్యత్ ప్రణాళికల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. డీన్ డాక్టర్ లిజా రాజశేఖర్ స్వాగతోపన్యాసం చేశారు. ఈ కార్యక్రమంలో ఆస్ట్రేలియా ప్రభుత్వ ప్రతినిధులు స్టేసీ హేర్న్, జోడీ సౌత్, పార్లమెంట్ సెక్రెటరీ డాక్టర్ జగదీష్ కృష్ణన్, మేనేజింగ్ డైరెక్టర్ రామచంద్రన్, తదితరులతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

రాష్ట్రపతి నిలయంలో ఘనంగా ..

జాతీయ విజ్ఞాన దినోత్సవం



రాష్ట్రపతి నిలయంలో సైన్స్ ఎగ్జిబిషన్ ప్రారంభోత్సవంలో పలువురు



తిరుమలగిరి, ఫిబ్రవరి 26 (ఆంధ్రజ్యోతి) : జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో జాతీయ విజ్ఞాన దినోత్సవ వేడుకలు ఘనంగా ప్రారంభం అయ్యాయి. మూడు రోజులపాటు జరగనున్న సైన్స్ డే వేడుకల్లో శాస్త్రీయ పరిశోధన, అభివృద్ధి సంస్థలైన ఎన్‌ఆర్ఎస్సీ, ఎన్‌జీఆర్ఐ, సీసీఎంబీ, ఎస్ఎస్ఐటీ, ఐఐటీహెచ్ ద్వారా స్టాల్స్ ఏర్పాటు చేసి వారి సాంకేతికతను ప్రదర్శనకు ఉంచారు. మొదటి రోజు టెక్నాలజీలో తాజా పోకడలు అంశంపై క్విజ్ కాంపిటీషన్స్ నిర్వహించారు. మొదటి రోజు నేషనల్ బుక్ ట్రస్ట్, జన విజ్ఞాన వేదిక వారు బుక్ ఎగ్జిబిషన్ ప్రారంభించారు. క్విజ్ పోటీల్లో సుమారు 31పాఠశాలలు, 24కళాశాలల నుంచి సుమారు 1100మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. జన విజ్ఞాన వేదిక నుంచి చంద్రయ్య సైన్స్ మ్యాజిక్ షో పేరుతో విజ్ఞాన శాస్త్రం ద్వారా ఎలా మాయలు, మంత్రాలు చేయొచ్చో వివరించారు. ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు వివిధ పాఠశాలలు, కళాశాలల ద్వారా సైన్స్ ఎగ్జిబిషన్ జరగనున్నదని, సైంటిఫిక్ టెంపర్ మీద సెమినార్లు నిర్వహించడం జరుగుతుందని రాష్ట్రపతి నిలయ అధికారి డా.కె.రజనీప్రియ తెలిపారు.

స్వశక్తితో అన్నిరంగాల్లో రాణించవచ్చు

● ప్రొఫెసర్ నాగేశ్వర్ రావు

అడ్డగుట్ట, ఫిబ్రవరి 26 (ఆంధ్రజ్యోతి): మీలో మేధాశక్తి ఉంటే అన్ని రంగాల్లో రాణిస్తారని మాజీ ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కే.నాగేశ్వర్‌రావు సూచించారు. సోమవారం అడ్డగుట్టలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన విద్యావ్యవస్థపై అవగాహనా కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీలో స్వశక్తి ఉంటే విద్యలో అన్నిరంగాల్లో రాణించవచ్చన్నారు. ఇప్పుడున్న పరిస్థితిలో సెల్‌ఫోన్ టెక్నాలజీ రంగంలో ప్రతి విద్యార్థి దగ్గర సెల్‌ఫోన్ ఉంటుందన్నారు. మీరు చదువుతున్న చదువుకు ఇప్పట్లో స్మార్ట్ అవసరం మేరకే వినియోగించుకోవాలన్నారు. స్మార్ట్ ఫోన్‌తో విద్యలో అవగాహన పెంచుకోవాలని, చదువుతో పాటు అవసరమైన సమయంలోనే సెల్‌ఫోన్ వినియోగించుకోవచ్చన్నారు. తాను చిన్నతనం నుంచే ప్రభుత్వ పాఠశాలలో చదువుని ఇంతవాడినయ్యానని అన్నారు. ప్రతి విద్యార్థి చదవుపై ప్రత్యేక శ్రద్ధవహిస్తే మీలో ఉన్నత శిఖరాలకు ఎదగాలంటే మీ మేధాశక్తిని ఉపయోగించి చదువుపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. తక్కువ చదువులు చదువుకున్న వారందరు ఇప్పుడు జాతీయ స్థాయిలో గొప్పగొప్పవాళ్లయ్యారన్నారు. పేద కుటుంబంలో పుట్టినా, ఉన్నత కుటుంబంలో పుట్టినా చదువు అనేది చాలా ముఖ్యమన్నారు. మీ జీవితాలను మార్చేది కూడా చదువేనన్నారు. మీరు స్వశక్తితో చదువుకుంటే గొప్పవాళ్లవుతారన్నారు. విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వడంతో విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. ప్రిన్సిపల్ మదన్‌మోహన్, మాజీ ప్రిన్సిపల్ శ్రీవాణి, టీచర్లు ఎ. జగన్నాథన్, సురేష్, పి.శ్రీమన్నారాయణ, సత్యనారాయణరెడ్డి, ఆశా, పద్మావతి, రజిని, లక్ష్మీబాయి, భరద్వాజ్, పద్మ, ప్రగతి, మాధవి తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల మేథస్సు కార్యక్రమంలో మాజీ ఎంఎల్‌సీ ప్రొఫెసర్ నాగేశ్వర్‌రావు

వైభవంగా బోయిన్‌పల్లి శ్రీవారి బ్రహ్మోత్సవాలు

● ఐదో రోజు ప్రత్యేక అలంకరణలో వేంకటేశ్వరస్వామి

బోయిన్‌పల్లి, ఫిబ్రవరి 26 (ఆంధ్రజ్యోతి): బోయిన్‌పల్లి న్యూసిటీ కాలనీలో ప్రఖ్యాతిగాంచిన వేంకటేశ్వరస్వామి దేవస్థానం 22వ బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాలను పురస్కరించుకుని సోమవారం వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఐదో రోజు ఉదయం ప్రత్యేక హోమాలు, హనుమాన్‌చాలీసా పారాయణం, మహాహారతి కార్యక్రమాలు స్వామివారికి ప్రత్యేక నైవేద్యం సమర్పణ కార్యక్రమాలు, వేదపండితులు నిర్వహించారు. సాయంత్రం హనుమద్వాహన సేనను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఆరాధన, యాగశాలలో ద్వారతోరణాలు ధ్వజ కుంభ ఆరాధన మంగళాసనము, మంత్రపుష్ప పూజలు జరిగాయి. ఈ కార్యక్రమానికి బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు, ఆలయ చైర్మన్ జంపన్న ప్రతాప్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్న వేదపండితులు ఘనంగా సత్కరించి ఆశీర్వదించారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకుడు పవన్‌స్వామి, అర్చకులు దీపక్ స్వామి, శ్రీధర్ స్వాములు ఆల ప్రెసిడెంట్ నారాయణ, సెక్రటరీ లక్ష్మణ్, సభ్యులు జగన్నాథం, రామ్మోహన్, సాంబశివరావు, నర్సింగరావు, పెంటా రెడ్డి, సుధీర్, రమేష్, సుమంత్ పాల్గొన్నారు.



బ్రహ్మోత్సవాలలో హనుమత్ వాహన సేవలో భక్తులు

నకిలీ ఐడీలు సృష్టించి అమాయకులకు బురిడీ

● యువతి పేరిట చాటింగ్ చేసి నగర యువకుడికి రూ.లక్ష టోకరా

● నిందితుడిని అరెస్టు చేసిన సైబరాబాద్ సైబర్‌క్రైం పోలీసులు

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 26 (ఆంధ్రజ్యోతి): సోషల్ మీడియాలో ప్రముఖుల పేరిట నకిలీ ఐడీలు సృష్టించి... మాయమాటలతో డబ్బులు కాజేస్తున్న నిందితుడినిసైబరాబాద్ సైబర్‌క్రైం పోలీసులు అరెస్టు చేశారు. విశాఖపట్నానికి చెందిన తమ్మారెడ్డి శశాంక్‌రెడ్డి (24) జూనియర్ ఆర్టిస్టుగా పనిచేస్తూ రంగారెడ్డి జిల్లాలో నివాసముంటున్నాడు. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్‌లలో నకిలీ ప్రొఫైల్స్, ఐడీలు సృష్టించి.. ప్రముఖుల ఫొటోలు, వారి వివరాలు సేకరించి వాటితో నకిలీ ప్రొఫైల్స్ సృష్టించి అమాయకులను బురిడీ కొట్టిస్తుంటాడు. ఒకవేళ యువతులు తారసపడితే వారితో చాటింగ్ చేసినట్లు నటిస్తూ... మాయమాటలు చెబుతూ... అర్జెంట్‌గా డబ్బులు అవసరమని మభ్యపెట్టి డబ్బులు తెప్పించుకుంటాడు. పురుషులు తారసపడితే యువతుల ప్రొఫైల్‌తో బురిడీ కొట్టిస్తుంటాడు. ఇదే తరహాలో నగరానికి చెందిన యువకుడు మోసపోయి సైబర్‌క్రైం పోలీసులను ఆశ్రయించాడు. మేఘనా రఘుపాత్రుని పేరిట ఐడీ సృష్టించి... సోషల్‌మీడియాలో భారీ ఫ్యాన్ ఫాలోయింగ్ తనకే ఉందని యువకునితో సంభాషణ ప్రారంభించాడు తనకెంతో ఫ్యాన్ ఫాలోయింగ్ ఉందని నమ్మించి.. ఆ తర్వాత అతనితోనే పెళ్లి చేసుకుంటానని కూడా చెప్పి బాధితుడిని బుట్టలోకి దించాడు.

ఆ తర్వాత సడెన్‌గా గత డిసెంబర్ 26న తల్లి చనిపోయిందని.. అర్జెంట్‌గా రూ.30వేలు అవసరమని అడిగాడు. ఆ తర్వాత ఆస్పత్రులు, ఇంటి అద్దె, ఇతర ఖర్చుల పేరిట తరచూ డబ్బులు అడగసాగాడు. అతడిని నమ్మిన యువకుడు అతను అడిగినపుడల్లా డబ్బులు పంపించాడు. మొత్తం రూ.1.05 లక్షలు సమర్పించుకున్నాడు. ఆ తర్వాత... ఫోన్ చేస్తే మాట్లాడకుండా చాటింగ్‌లకే పరిమితం కావడం... కలుద్దామంటే కలవకుండా తప్పించుకోవడంతో బాధితునికి అనుమానం వచ్చింది. తన డబ్బులు తనకు తిరిగి ఇచ్చేయాలని అడగసాగాడు.

అనుమానంతో పోలీసులను ఆశ్రయించగా నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు. విచారించగా... ఎంతోమందిని మోసం చేసినట్లు వెల్లడించాడు. పలువురిని మోసం చేసిన నిందితుడిపై చైతన్యపురిలో పోక్సో కేసు, సైబరాబాద్‌లో సైబర్ క్రైం కేసులు నమోదయ్యాయి. నిందితున్ని అరెస్టు చేసి అతని వద్ద నుంచి వన్‌ప్లస్ మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు.

రియల్ ఎస్టేట్‌లో పెట్టుబడులు పెట్టించి రూ. కోట్లు కొల్లగొట్టిన ఘనుడు

నిందితుడిని అదుపులోకి తీసుకున్న సీసీఎస్ పోలీసులు

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 26(ఆంధ్రజ్యోతి): రియల్ ఎస్టేట్ వ్యాపారంలో పెట్టుబడులు పెడితే.. అతి తక్కువ సమయంలోనే రూ. కోట్లు సంపాదించొచ్చు అంటూ.. యూ ట్యూబ్‌లో వీడియోలు చేస్తూ.. వందలమందిని ప్రభావితం చేసి రూ. కోట్లు కొల్లగొట్టిన మోసగాడిని సీసీఎస్ పోలీసులు అరెస్టు చేశారు. విశ్వసనీయ సమాచారం ప్రకారం.. శివకుమార్ అనే వ్యక్తి ఓ యూట్యూబ్ చానల్ నిర్వహిస్తూ.. రియల్ ఎస్టేట్ పెట్టుబడులు, లాభాల గురించి వీడియోలు చేసి పోస్టుచేస్తూ వందల సంఖ్యలో ఫాలోవర్స్‌ను సంపాదించుకున్నాడు. ఎక్కడ పెట్టుబడులు పెడితే అధిక లాభాలు వస్తాయనే విషయాలు విశదీకరిస్తూ ఆకట్టుకునేవాడు. ఆ వీడియోలు చూసిన చాలా మంది అతడి మాటలకు ప్రభావితులై నేరుగా సంప్రదించి రూ.కోట్లలో పెట్టుబడి పెట్టారు. ఇదే మంచి అవకాశంగా భావించిన శివకుమార్ పెట్టుబడులు పెట్టడానికి వచ్చిన వారి నుంచి కోట్లాది రూపాయలు కొల్లగొట్టి రిటర్న్స్ ఇవ్వకుండా ఉడాయించాడు. విషయం తెలుసుకున్న బాధితులు సీసీఎస్ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు నిందితుడిని గుర్తించి మూడు రోజుల క్రితం అదుపులోకి తీసుకున్నారు. అతడిని విచారించిన క్రమంలో.. అతడి మాయలో పడి పదుల సంఖ్యలో బాధితులు మోసపోయి రూ. కోట్లలో సమర్పించుకున్నట్లు తెలిసింది. కొల్లగొట్టిన డబ్బు నిందితుడు ఏం చేశాడు? ఎక్కడ పెట్టాడు? అనే విషయమై సీసీఎస్ పోలీసులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు.



క్లాసిక్ గార్డెన్‌లో తెలంగాణ గుజరాత్ సమాజ ఆధ్వర్యంలో జరిగిన మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్రభాయ్ పటేల్ పాల్గొన్నారు.



కేరళ రాష్ట్రానికి చెందిన 58మంది మునిసిపల్ మేయర్లు, మునిసిపల్ చైర్మన్‌లతో కూడిన బృందం సోమవారం జీహెచ్ఎంసీని సందర్శించింది. సమగ్ర వ్యర్థాల నిర్వహణ, క్లీన్ అండ్ గ్రీన్ సిటీగా తీర్చిదిద్దేందుకు అవలంబిస్తోన్న మెరుగైన విధానాలను మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, కమిషనర్ రోనాల్డ్‌రోస్ వారికి వివరించారు.

మార్కండేయ దేవాలయంలో విగ్రహాల ప్రతిష్ఠాపన

అడ్డగుట్ట, ఫిబ్రవరి 26 (ఆంధ్రజ్యోతి): అడ్డగుట్ట మార్కండేయ దేవాలయంలో విగ్రహాల ప్రతిష్ఠాపన, ప్రత్యేక పూజా కార్యక్రమాలు సోమవారం వైభవంగా జరిగాయి. యాగశాలలో మహాచండి యాగం రుద్ర హోమం, ప్రతిష్ఠ దేవతల హోమాలను బొడ్డు సంతోష్, చిలువేరు రామకృష్ణ, బొడ్డు యాదగిరి, బొడ్డు మహేష్, ఎనగంటి తిరుపతి, గోశిక రాజేశం దంపతులు నిర్వహించారు. కార్యక్రమంలో ఇప్పరిపల్లి శ్రీనివాస్, అడెపు శ్రీరాములు, బడుగు వీరయ్య, ఎల్లచ తెలంగాణ రాష్ట్ర పద్మశాలి మహిళా అధ్యక్షురాలు గుంటక రూప, నగర అధ్యక్షురాలు పొరండ్ల శారద పాల్గొన్నారు.

రైలు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి



సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, ఫిబ్రవరి 26 (ఆంధ్రజ్యోతి) : రైలు పట్టాలు దాటుతుండగా గుర్తుతెలియని వ్యక్తిని రైలు ఢీకొని అక్కడికక్కడే మరణించాడు. సికింద్రాబాద్ రైల్వే హెడ్ కానిస్టేబుల్ పండరి తెలిపిన వివరాల ప్రకారం సఫిల్‌గూడ - రామకృష్ణాపురం రైల్వే స్టేషన్ మార్గ మధ్యలో సోమవారం గుర్తుతెలియని 40 ఏళ్ల వ్యక్తి రైలు పట్టాలు దాటుతుండగా అటుగా వస్తున్న అంజతా ఎక్స్‌ప్రెస్ రైలు ఢీకొని బలమైన గాయాలతో అక్కడికక్కడే మరణించాడు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని గాంధీ మార్చురీకి తరలించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



మధురానగర్ కాలనీలో స్థానికులతో మాట్లాడుతున్న కార్పొరేటర్ సామలహేమ

కాలనీల్లో కార్పొరేటర్ పర్యటన

బౌద్ధనగర్, ఫిబ్రవరి 26 (ఆంధ్రజ్యోతి): సీతాఫల్‌మండి డివిజన్లో మధురానగర్ కాలనీ, టీఆర్‌టీ కాలనీలో సోమవారం కార్పొరేటర్ సామల హేమ, అధికారులతో కలిసి పర్యటించారు. స్థానిక ప్రజల నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మ్యాన్‌హోల్స్ మురికినీరు పొంగి రోడ్ల మీదకు వస్తున్నాయని, సివరేజీ సమస్యను పరిష్కరించాలని స్థానికులు కార్పొరేటర్‌కు ఫిర్యాదు చేశారు. అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సివరేజీ సమస్యను పరిష్కారిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ అన్విత్, నాయకులు కరాటేరాజు పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత

కార్పొరేటర్ రాసూరి సునీత



పైపులైను పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ సునీత


చిలకలగూడ, ఫిబ్రవరి 26 (ఆంధ్రజ్యోతి) : మెట్టుగూడ కార్పొరేటర్ రాసూరి సునీత సోమవారం గోవిందాపురంలో సివరేజి పైపులైన్ల పనులను ఏఈ శశిధర్, మేనేజర్ నిఖిత, సరితతో కలిసి పర్యవేక్షించి డివిజన్ పరిధిలో మౌలిక సదుపాయాల కల్పనకి అత్యంత ప్రాధాన్యమిస్తున్నట్లు సమస్యలు తన దృష్టికి తీసుకు వస్తే పరిష్కారానికి చర్యలు చేపడతానని తెలిపారు.

ఆస్తి పన్ను బకాయిల వడ్డీపై రాయితీ ఇవ్వండి

● సర్కారుకు జీహెచ్ఎంసీ లేఖ

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 26 (ఆంధ్రజ్యోతి): ఆస్తి పన్ను బకాయిల వడ్డీపై రాయితీ కల్పించాలని కోరుతూ జీహెచ్ఎంసీ ప్రభుత్వానికి లేఖ రాసింది. ఆర్థిక ఇబ్బందుల నేపథ్యంలో భారీగా పేరుకుపోయిన బకాయిల వసూలు ద్వారా ఆదాయం పొందవచ్చని అధికార వర్గాలు పేర్కొంటున్నాయి. గ్రేటర్‌లో 18.93 లక్షల ఆస్తిపన్ను చెల్లింపుదారులున్నారు. వీరిలో 30శాతం మంది ప్రతి యేటా పన్ను చెల్లించడం లేదు. గ్రేటర్‌లో ప్రస్తుతం రూ.8వేల కోట్ల వరకు ఆస్తి పన్ను బకాయిలు ఉన్నాయి. ఇందులో రూ.5 వేల కోట్లు అసలు పన్ను కాగా.. రూ.3వేల కోట్లు వడ్డీ. వడ్డీపై రాయితీ ప్రకటించిన నేపథ్యంలో అసలులో కొంతయినా వసూలవుతుందని బల్దియా రెవెన్యూ వర్గాలు చెబుతున్నాయి. గత ప్రభుత్వ హయాంలో వడ్డీపై 90 శాతం రాయితీ కల్పిస్తూ రెండు దఫాలుగా వన్ టైం స్కీమ్ (ఓటీఎస్) ప్రకటించారు. దీంతో రూ.575 కోట్ల పన్ను వసూలైంది. ప్రస్తుతం అప్పులకు వాయిదాలు, ఉద్యోగులకు వేతనాలు చెల్లించలేని దీనస్థితి ఉన్న నేపథ్యంలో మరోసారి వడ్డీపై రాయితీ కల్పించడం ద్వారా ఆదాయం మెరుగుపర్చుకోవాలని జీహెచ్ఎంసీ భావిస్తోంది. నెల రోజుల్లో ఆర్థిక సంవత్సరం ముగియనున్న నేపథ్యంలో వీలైనంత త్వరగా సర్కారు నిర్ణయం తీసుకుంటే బాగుంటుందని ఓ అధికారి తెలిపారు. ఇదిలాఉంటే రూ.5వేల కోట్ల పన్ను బకాయిల్లో రూ.3వేల కోట్లకుపైగా ప్రభుత్వ ఆస్తులనుంచి రావాల్సి ఉంది.

నగరానికి రుత్విక్ రాజన్ మృతదేహం



రుత్విక్ రాజన్ మృతదేహం

తిరుమలగిరి ఫిబ్రవరి 26 (ఆంధ్రజ్యోతి): ఎంఎస్ పూర్తి చేసేందుకు అమెరికా వెళ్లి బ్రెయిన్ స్ట్రోక్‌తో వారం రోజుల క్రితం మృతి చెందిన ఓ యువకుడి మృతదేహం సోమవారం నగరానికి చేరుకుంది. సికింద్రాబాద్‌లోని తిరుమలగిరికి చెందిన తులసీరాజన్ - మాధవిల కుమారుడు రుత్విక్ రాజన్(30) రెండేళ్ల క్రితం అమెరికాలో ఎంఎస్ చేసేందుకు వెళ్లాడు. టెక్సాస్ యూనివర్సిటీలో ఎంఎస్ పూర్తి చేసి ఉద్యోగ వేటలో ఉంటూ స్నేహితులతో కలిసి డెన్వర్‌లో ఉంటున్నాడు. గత సోమవారం స్నేహితులతో కలిసి ఓ హోటల్‌లో భోజనం చేస్తుండగా అకస్మాత్తుగా కుప్పకూలడంతో అతన్ని ఆస్పత్రికి తరలించారు. బ్రెయిన్‌లో బ్లడ్ క్లాట్ అయిన నేపథ్యంలో వైద్యులు శస్త్ర చికిత్స చేసి 12గంటలపాటు అబ్జర్వేషన్‌లో ఉంచారు. అయితే, 8గంటలు గడిచేలోపే రుత్విక్ రాజన్ మృతిచెందినట్లు వైద్యులు వెల్లడించారు. రుత్విక్ మృతదేహం సోమవారం తిరుమలగిరిలోని ఇంటికి చేరడంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరయ్యారు. రుత్విక్ మృతదేహానికి ఎల్‌బీనగర్ డీసీపీ మురళి, పలువురు స్థానికులు నివాళులు అర్పించి కన్నీటి వీడ్కోలు పలికారు. తిరుమలగిరిలోని స్వర్గవాటికలో అంత్యక్రియలు జరిగాయి.



పతకాలను సాధించిన పోలీసులను అభినందిస్తున్న కమిషనర్ అవినాష్ మహంతి

ఆలిండియా పోలీస్ మీట్‌లో..

సైబరాబాద్‌కు మూడు పతకాలు

● రెండు గోల్డ్.. ఓ సిల్వర్ మెడల్

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 26 (ఆంధ్రజ్యోతి): ఉత్తర ప్రదేశ్‌లోని లక్నోలో జరిగిన 67వ ఆలిండియా పోలీస్ డ్యూటీ మీట్‌లో సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ సిబ్బందికి మూడు పతకాలు లభించాయి. పోలీస్ ఫొటోగ్రఫీలో సిటీ ఆర్మ్‌డ్ రిజర్వ్ హెడ్‌క్వార్టర్స్‌కు చెందిన ఎం.దేవేంద్రప్రసాద్‌కు గోల్డ్ మెడల్ లభించింది. గ్రౌండ్ సెర్చ్‌లో భాగంగా బాంబు డిస్పోజబుల్ టీమ్‌కు చెందిన జి.రామకృష్ణారెడ్డి గోల్డ్ మెడల్ సాధించారు. మాదాపూర్ పోలీస్ స్టేషన్‌కు చెందిన ఎస్ఐ ఎస్‌వి.రమణ ఫొటోగ్రఫీ విభాగంలో సిల్వర్ మెడల్ సాధించారు. విజేతలను సోమవారం సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాశ్ మహంతి అభినందించారు.

పంజాగుట్ట పీఎస్ నుంచి పారిపోయిన దొంగ అరెస్ట్

పంజాగుట్ట, ఫిబ్రవరి 26 (ఆంధ్రజ్యోతి): పంజాగుట్ట పోలీస్‌స్టేషన్ నుంచి పారిపోయిన దొంగను పోలీసులు సోమవారం అరెస్ట్ చేశారు. ఇటీవల ఎర్రమంజిల్ చౌరస్తా నుంచి తాజ్ డెక్కన్‌కు వెళ్లే ప్రధాన రహదారిలో నిర్మాణంలో ఉన్న ఓ భవనంలో ఈనెల 21న అర్ధరాత్రి వేళ చోరీకి ప్రయతించిన ఓ దొంగను స్థానికులు పట్టుకుని పంజాగుట్ట పోలీసులకు అప్పగించారు. అతన్ని విచారించగా వరంగల్ జిల్లా ధర్మసాగర్‌కు చెందిన కె.శివ(22)గా గుర్తించారు. అయితే, అర్ధరాత్రి కావడంతో పోలీస్‌స్టేషన్‌లోనే ఓ మూలన అతన్ని కూర్చోబెట్టారు. 22న తెల్లవారుజామున పోలీసుల కళ్లుగప్పి అతను పారిపోయాడు. ఈ ఘటనపై ఉన్నతాధికారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేయడంతో అతన్ని పట్టుకోవడానికి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. ఎట్టకేలకు అతను సోమవారం నిలోఫర్ ఆస్పత్రి వద్ద పోలీసులకు పట్టుబడగా అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.